ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 11.05.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. బీజేపీతోనే వికసిత్ తెలంగాణ సాధ్యమవుతుందని, రాష్ట్రాన్ని కొత్త ఆలోచనలు, విజన్, సంకల్పంతో నడిపిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు.

2. నరేంద్రమోదీ ప్రభుత్వం గత 11 ఏళ్లలో రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చిందని, అందులో జాతీయ రహదారుల కోసమే లక్షా 85 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు.

3. తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని, ఇక్కడ బీజేపీకి చోటు లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

4. హైదరాబాద్‌లోని ఎల్.బి. స్టేడియంలో పాఠశాల విద్యా శాఖ నిర్వహించే 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' విద్యా వారోత్సవాల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారు.

**నల్గొండ దర్నా**

ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న కొర్రీలు, నిబంధనలను వెంటనే తొలగించి ఎలాంటి ఆటంకాలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొర్రీలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా  కలెక్టరేట్ ముందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేతలు రైతులతో కలిసి  ధర్నా నిర్వహించారు.

**పీటీసీ - నల్గొండ**

**నిర్మల్**

జనగణన ప్రక్రియలో భాగమైన హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్మల్ గ్రామీణ మండలం తల్వేద గ్రామంలో జనగణనకు సంబంధించి చేపట్టిన హౌస్ లిస్టింగ్ ప్రక్రియ తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... హౌస్ లిస్టింగ్ ప్రక్రియకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జనగణన ప్రక్రియలో ఇండ్ల గణన అనేది అత్యంత కీలకమని అన్నారు. నిర్ణీత గడువులోగా హౌస్ లిస్టింగ్ ప్రక్రియను ఎటువంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని వివరించారు. నిబంధనల ప్రకారం జనగణనకు సంబంధించి ఇంటి నంబర్లను కేటాయించాలని చెప్పారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి, జిపిఓ లు జనగణన అధికారుల వెంబడి ఉండాలని పేర్కొన్నారు.

**పీటీసీ - నిర్మల్**

**సిరిసిల్ల - వాట్సాప్ చాట్బాట్**

ఎన్ పి డీ సీఎల్ వినియోగ దారులకు వేగవంత మైన, పారదర్శక మైన సేవలు దిస్తున్నామని, రాజన్న సిరిసిల్ల జిల్లా సర్కిల్ సూపరింటెం డింగ్ ఇంజనీర్ వేణుమాధవ్ ఒక ప్రకటనలో తెలిపారు. వాట్సాప్ చాట్బాట్ (ఆర్టిఫిషియల్ ఇం టలిజెన్స్) సేవలు ప్రారంభించినట్లు వివరిం చారు. తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో సమాధానం తెలుసుకోవచ్చన్నారు. విద్యుత్ బిల్లులు, ఫిర్యా

దులు, విద్యుత్ అంతరాయ సమాచారం వంటివి తెలుసుకోవచ్చని తెలిపారు. 87124 81489 మొబైల్ నెంబర్ ద్వారా వాట్సాప్ లోకి వెళ్లి కావలసిన సేవలను సులభంగా పొందవచ్చన్నారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

**ప్రధానమంత్రి**

రాష్ట్రంలో కాంగ్రెస్, BRS అబద్ధపు వాగ్దానాలు, కుటుంబ రాజకీయాలతో ప్రజల్లో అసహనం పెరిగిందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని... ఇక వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నిన్న సాయంత్రం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. బీజేపీతోనే వికసిత్ తెలంగాణ సాధ్యమవుతుందని... ఈ రాష్ట్రాన్ని కొత్త ఆలోచనలు, విజన్, సంకల్పంతో నడిపిస్తామని వివరించారు. బెంగాల్ విజయం అనంతరం.. రాష్ట్రంలో భాజపా సర్కార్ వస్తుందని తెలంగాణ వ్యాప్తంగా చెబుతున్నారని పేర్కొన్నారు. దేశం కోసం చనిపోవడమే దేశభక్తి కాదని.. దేశం కోసం జీవించడం, కర్తవ్యం నిర్వహించడమూ దేశభక్తే అవుతుందని అన్నారు.

**డెస్క్**

**నరేంద్ర మోదీ**

సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదికగా ప్రధాని మోదీ ప్రజలకు కీలక విజ్ఞప్తి చేశారు. అంతర్జాతీయ ఉద్రిక్తతల వల్ల బంగారం ధరలు పెరుగుతున్నాయని, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసేందుకు ప్రజలు ఏడాది పాటు బంగారం కొనుగోళ్లను ఆపాలని కోరారు. అలాగే విదేశీ పర్యటనలు, డెస్టినేషన్ మ్యారేజ్ వంటి ఖర్చులను తగ్గించుకోవాలని సూచించారు. ఆ నిధులను దేశీయ మార్కెట్లోనే వినియోగించడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు.

**డెస్క్**

**కిషన్‌రెడ్డి**

ప్రధాని మోదీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన బహిరంగసభలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... మోదీ ప్రభుత్వం గత 11 ఏళ్లలో రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలు ఇచ్చిందని. రాష్ట్రంలో జాతీయ రహదారులకు లక్ష 85 వేల కోట్ల రూపాయలు కేటాయించిందని అన్నారు. దేశవ్యాప్తంగా ఏడు బుల్లెట్ రైళ్లను కేటాయిస్తే.. అందులో లక్ష 55 వేల కోట్ల రూపాయలతో మూడు బుల్లెట్ రైళ్లను తెలంగాణకు కేటాయించారని గర్వంగా చెబుతున్నాని కిషన్ రెడ్డి తెలిపారు.

డెస్క్

**టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్**

తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనన్న ప్రధాని మోడీ వ్యాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సమాధానం ఇచ్చారు. నిజామాబాద్‌లో మాట్లాడిన మహేష్ గౌడ్.. అభివృద్ధి పనుల గురించి చెప్పకుండా మోడీ కేవలం రాజకీయం చేయడం సరికాదని విమర్శించారు. విభజన హామీలను ప్రధాని విస్మరించారని, రాష్ట్ర పరిస్థితులపై మోడీ కి అవగాహన లేదన్నారు. తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని, ఇక్కడ బీజేపీకి చోటు లేదని స్పష్టం చేశారు.

డెస్క్

**విద్యా వారోత్సవాలు**

హైదరాబాద్ లోని ఎల్.బి స్టేడియంలో పాఠశాల విద్యాశాఖ నిర్వహించే రాష్ట్ర స్థాయి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాల కార్యక్రమంలో ముఖ్య మంత్రి పాల్గొంటారు. ఈ దృష్ట్యా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అడ్వైజరీ జారీ చేశారు. ఇవాళ సాయంత్రం 5 నుంచి రాత్రి 9 గంటల వరకు రవీంద్ర భారతి, నాంపల్లి, అబిడ్స్, బషీర్ బాగ్ పరిసరాల్లో ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. ప్రయాణికులు ఈ మార్గాల్లో వెళ్లకుండా ప్రత్యామ్నాయ దారులు చూసుకోవాలని, అత్యవసర సహాయం కోసం హెల్ప్‌లైన్ నంబర్ 9010203626ను సంప్రదించాలని పోలీసులు సూచించారు.

డెస్క్

**నల్లగొండ**

యాసంగి ధాన్యం కొనుగోలు లో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు 954.63 కోట్ల రూపాయల విలువ చేసే 3 లక్షల 99,593 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు... నిన్న సాయంత్రం వరకు జిల్లాలో 6 లక్షల 59 వేల 596 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినట్లు ఆయన వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యంలో 3 లక్షల 97,616 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేసినట్లు పేర్కొన్నారు. 644 కోట్ల రూపాయల విలువచేసే 2 లక్షల 69 వేల 730 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసామని కలెక్టర్ తెలిపారు. ధాన్యం అమ్మిన రైతులకు చెల్లింపులలో భాగంగా 30 వేల 167 మంది రైతులకు 558.94 కోట్ల రూపాయలను చెల్లించినట్లు కలెక్టర్ వివరించారు. ధాన్యం రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని, అలాగే కొనుగోలు కేంద్రాలలో జాప్యం జరగకుండా అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

**పీటీసీ - నల్గొండ**

**రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండే పల్లి అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూల్లో డ్రైవర్ల నైపుణ్యాలను మెరుగు పరిచేందుకు మూడు రోజుల రిఫ్రెషర్ ట్రెయినింగ్ ను ఇనిస్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ అండ్ ట్రాఫిక్ రీసెర్చ్ (ఐడీటీఆర్)లో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్ మెంట్ విడుదల చేసిన తాజా సర్క్యులర్ ప్రకారం డ్రైవర్లు, స్కూల్, కాలేజీ బస్ డ్రైవర్లు, అలాగే డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ అయిన డ్రైవర్లు ఈ శిక్షణ తప్పనిసరిగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రతీ సోమవారం, గురువారం కొత్త బ్యాచ్ లతో ప్రారంభమవుతుందని, ప్రతీ బ్యాచ్ లో 100 మంది డ్రైవర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

**ప్రేమ్ సాగర్ రావు**

అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేస్తామని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు..మంచిర్యాల జిల్లా కేంద్రం లోని రాజీవ్ నగర్ లో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను అధికారులతో కలిసి ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ, డబుల్ బెడ్రూం ఇళ్లపై ఉమ్మడి జిల్లా సమావేశంలో మంచిర్యాల నియోజక వర్గంలో గత ప్రభుత్వం నిర్మించిన ఇండ్ల పరిస్థితిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వివరించామన్నారు. మూడు నెలల తరువాత లక్కీ డ్రా పద్ధతిలో అర్హు లకు డబుల్ బెడ్రూం ఇండ్లను ఇస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు...

**బైట్ ... ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**

**పీటీసీ - మంచిర్యాల**

**మెదక్**

మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో ఫ్యాక్స్ వరి కొనుగోలు కేంద్రం సత్య సాయి రైస్ మిల్ ను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని ప్రతిమాసింగ్ అన్నారు

**బైట్ .. కలెక్టర్ ప్రతిమ సింగ్..**

ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

**పీటీసీ - మెదక్**

**రైతులు ధర్నా**

మెదక్ జిల్లా హవేలిఘనపూర్ కొనుగోలు కేంద్రానికి లారీల ను పంపించాలని మెదక్ బోధన్ జాతీయ రహదారిపై ధాన్యం బస్తాను అడ్డుగా వేసి రైతులు ధర్నా నిర్వహించారు. హవేలీఘన్పూర్ ఎస్సై వారితో పాటు ఎమ్మార్వో సింధు రేణుక సంఘటన స్థలానికి చేరుకొని నచ్చచెప్పడంతో రైతులు ధర్నా విరమించారు.

**పీటీసీ - మెదక్**

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్**

జగిత్యాల జిల్లా లోని కొండగట్టు ఆంజనేయస్వామి గిరి ప్రదక్షిణకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జగిత్యాల జిల్లాలోని కొండగట్టు అంజన్న ఆలయంలో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా మంత్రి ఇవాళ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరి ప్రదక్షిణ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నిధుల విడుదలకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, భద్రత వంటి అన్ని ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవాదాయ, పోలీసు శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టినట్లు మంత్రి పేర్కొన్నారు.

**పీటీసీ - జగిత్యాల**

**రోడ్డు ప్రమాదం**

మహబూబ్‌నగర్ చోటు చేసుకొన్న రోడ్డు ప్రమాద ఘటన లో ఐదుగురు మృతి చెందారు. నగర బైపాస్ రోడ్డులోని పాలకొండ సమీపంలో స్పోర్ట్స్ బైక్, కారు ఒకదానికి మరొకటి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. బైక్‌పై ఉన్న ఇద్దరు, కారులోని ముగ్గురు ప్రాణాలు విడిచారు. కారులో మృతిచెందిన వారిని 30 ఏళ్ల గౌసియా, 18 నెలల ఆమిర్, 8 ఏళ్ల ఉజేఫా గా గుర్తించారు. ఈ ప్రమాదంలో మరో మహిళకు తీవ్రగాయాలయ్యాయి. ఆమె పరిస్థితి విషమంగా ఉంది.

**పీటీసీ – మహబూబ్ నగర్**

**మంత్రి కోమటిరెడ్డి**

నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని వెంటనే ఎనిమిది వరుసలుగా విస్తరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్.హెచ్.ఏ.ఐ చైర్మన్ సంతోష్ కుమార్‌ను కోరారు. హైదరాబాద్‌లో జరిగిన భేటీలో ఎల్బీనగర్-హయత్ నగర్ మధ్య డబుల్ డెక్కర్ కారిడార్ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్డు పనులపై చర్చించారు. డీపీఆర్ ఆమోదించి, టెండర్ల ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోమటి రెడ్డి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**డెస్క్**

**బండి సంజయ్**

బీజేపీ ధాటికి పశ్చిమబెంగాల్‌లో అరాచక శక్తులు మట్టి కరిచాయని ... బెంగాల్ తర్వాత ఇక తమ లక్ష్యం తెలంగాణని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్‌రావు కొనియాడారు.

**డెస్క్**